

యాదాద్రి జిల్లా భువనగిరి ఖిల్లాకు టూరిజం శాఖ పూర్వ వైభవం తీసుకురావాలి.. యువతకు ఉపాధి కల్పించాలి

భువనగిరి యాదాద్రి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి,జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా టూరిజం శాఖ యాదాద్రి భువనగిరికి పూర్వ వైభవం లో భాగంగా గురువారం రోజు జిల్లా కలెక్టర్ ప్రమేల సప్తతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో డి పి ఆర్ తయారు చేయుటకు వచ్చిన సిబ్బంది గంగాధరం టీం లీడర్ ట్రబుల్ ముఖర్జీ మార్కెటింగ్ ఎక్స్పర్ట్ ఎం సుమతి పీఎం అండ్ యు పి శివకుమార్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మిస్టర్ శ్రీధర్ యుపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసినారు. తదుపరి బోనగిరి ఫోర్ట్ కు సంబంధించి మాస్టర్ ప్లాన్ తయారు చేయుటకు గాను తగిన సలహాలను సూచనలు జిల్లా కలెక్టర్ నుండి సేకరించడం జరిగింది. మాస్టర్ ప్లాన్ ఎలా ఉండాలి హోస్పిలాటిస్ ఫెసిలిటీస్ ఎలా ఉండాలి పార్క్ ఎలా ఉండాలి రోడ్లు ఎలా ఉండాలి లైటింగ్ సిస్టం ఎలా ఉండాలి ఇంకా అవసరమైన ఏర్పాట్లపైన సుదీర్ఘమంగా సమావేశంలో జరపారు. ఇందులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి నాగిరెడ్డి,జిల్లా టూరిజం అధికారి కే ధనంజనేయులు,మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి,మౌంటినీరు అన్విత రెడ్డి పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా జిల్లా కలెక్టర్ యోగా మెడిటేషన్ ఉండాలని,భువనగిరి పోర్టు చుట్టూ ఆర్ రోడ్ కనెక్టివిటీ గురించి అవసరం ఉన్నంత పార్కింగ్ ఉండాలని రాక్ క్లైమ్బింగ్ ఇన్ ఇన్స్టిట్యూట్ కు సంబంధించి చర్చించడం జరిగింది. ఈ బోనగిరి పోర్టు టూరిజం హబ్ గా తయారైతే ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని కూడా తెలియజేశారు. అంతేకాకుండా చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆమె తెలియజేశారు.ఆ

కోనారావు పేట మండలానికి ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ కమిటీ మంజూరీ!

రాజన్న సిరిసిల్ల, జులై 13 (వాయిస్ టుడే) కొనారావుపేట మండల ప్రజా ప్రతినిధులు, రైతుల అభ్యర్థన మేరకు శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు కొనారావుపేట మండలానికి ప్రత్యేక మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖామాత్యులు శ్రీ నిరంజన్ రెడ్డిని కలిసి విన్నవించారు. దానికి మంత్రి స్పందించి తగు చర్యలు నిమిత్తం శాఖా ఉన్నతాధికారులకు పంపారు. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రికి కలసి ఎమ్మెల్యే రమేష్ బాబు మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. అందుకు అనుగుణంగా మార్కెట్ కమిటీ ఏర్పాటుకు ముసాయిదా నోటిఫికేషన్ మంజూరీ చేయాలని మార్కెటింగ్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన అగ్రికల్చర్, కో ఆపరేటివ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన రావు. కొనారావుపేట ప్రత్యేక మార్కెట్ కమిటీ స్థాపనకు చొరవవతీసుకున్న శాసనసభ్యులు రమేష్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కొనారావుపేట మండల ప్రజా ప్రతినిధులు, రైతులు.

యువతను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

కరీంనగర్ జూలై 13(వాయిస్ టుడే)నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు భర్తీ చేయకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం యువత హక్కులను కాలరాస్తూ, యువతను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కరీంనగర్ లో స్థానిక గంగాధర మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ..నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చెప్పి అసెంబ్లీలో బడ్జెట్ కేటాయించి నేటి వరకు నిరుద్యోగ భృతి ఎందుకు ఇస్తలేరని? ప్రశ్నించారు. జిల్లాలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని నిబంధనలు ఉన్నాయి కానీ నేటి వరకు ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎలక్షన్లలో ఉన్నంత ఉత్సాహం రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధి, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో ఎందుకు లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఐటీ టవర్లో పూర్తిస్థాయిలో ఉద్యోగాలు భర్తీ ఎందుకు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వివిధ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీతో పాటు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, మండల అధ్యక్షుడు కిరణ్, సంతోష్, మహేష్, రాజు, బన్నీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు

కరీంనగర్ జూలై 13(వాయిస్ టుడే)గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 8 రోజులుగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా స్థానిక కలెక్టరేట్ వెనుకల గల కరీంనగర్ రూరల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేస్తున్న నిరాహార దీక్షలకు సీపీఐ(ఎం) నగర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాల జీవో ప్రకారం రూ.19500లు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల ముందు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎత్తివేసి, అందరిని రెగ్యులర్ చేస్తామన్న కేసీఆర్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ పేరు మీద చీపురు పట్టుకొని ఫోటోలకు ఫోజులిస్తున్నారే గానీ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్మికునికి ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్మికుల పొట్టలు కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సీపీఐ(ఎం) పంచాయతీ కార్మికులకు అండగా ఉంటూ ప్రత్యక్ష ఉద్యమాల్లో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి, పుల్లెల మల్లయ్య, కొంపల్లి సాగర్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల నాయకులు ఎడల సంపత్, వడ్లూరు లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి, కాశిపాక శంకర్, రాజు, మహేష్, శేఖర్, సాయి, లక్ష్మి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలోగా రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేస్తాం

భవిష్యత్ తరాల అవసరలకు దూరదృష్టితో ఆర్వోబి నిర్మాణం

154.74 కోట్లతో 750 మీటర్ల పోడవు... 21 మీటర్ల వెడల్పుతో ఆర్ఓబి నిర్మాణం

రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ జూలై 13(వాయిస్ టుడే)భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) నిర్మాణ పనులను చేపడుతున్నట్లు రాష్ట్ర బీసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమాలకర్ అన్నారు.గురువారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్ట పల్లి వద్ద 154.74 కోట్లతో నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) నిర్మాణ పనులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, కలెక్టర్ మరియు చొప్పదండి, మానకొండూరు శాసన సభ్యులు ఎమ్మెల్సీ లతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, రాబోయే 30 నుంచి 40 సంవత్సరాల వరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా దూరదృష్టితో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) నిర్మాణాన్ని చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.కార్పోరేషన్ పరిదిలో రైల్వే ట్రాక్ ఉంటే ఖచ్చితంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి ఉండాలని, అందుకు అనుగునంగా 750 మీటర్ల పొడవు, 21 మీటర్ల వెడల్పుతో ఆర్వోబిని నిర్మించడానికి శ్రీకారం చుట్టామన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి కావాలసిన సర్వీస్ రొడ్ల నిర్మాణం, స్థలసేకరణ, ఇతర వసతులను కల్పించి ఏడాదిలోగా నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగు తుందని వివరించారు. బ్రిడ్జి నిర్మాణంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా సర్వే పనులను చేపట్టడం జరుగుతుందని, పనులు సకాలంలో పూర్తిచేసేలా తగినచర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర ప్రణాళికసంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆర్వోబి నిర్మాణాన్ని 4 వరుసల మార్గంగా తీర్చిదద్దడం జరుగు తుందని, పెద్దపల్లి నుండి నిజామాబాద్ వరకు కనెక్టివిటీ రావడంతో, ఈ లైన్లో రైళ్ళ రాకపోకలు పెరిగాయని. ప్రధానంగా గూడ్స్ రైళ్ళు ఈ లైన్ గుండా వెళ్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తయాని, ఈ సమస్యలకు శాస్వత పరిష్కారాన్ని చూపేలా రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలు సుంకె రవి శంకర్, రసమయి బాలకిషన్, మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి – హరి శంకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, సుడా చైర్మన్ జి.వి. రామకృష్ణారావు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుల పైన దాడి హేయమైన చర్య

వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి

కరీంనగర్ జూలై 13(వాయిస్ టుడే)నిన్నటి రోజున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందు పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్న విద్యార్థి నాయకులను పలు చోట్ల అక్రమ అరెస్ట్ లు సరికాదని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిన్న బంద్ సందర్భంగా హైదరాబాద్ మరియు ఇతర జిల్లాల్లో అరెస్టులు, ఖమ్మంలో విద్యార్థి సంఘాలు నాయకులుపై దాడి చేసిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చౌక్ లో ప్లకార్డ్ లతో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని అన్నారు.పెండింగ్లో ఉన్న 5,100 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని సంక్షేమ హాస్టళ్ళలో చదువుకునే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్నారు.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలనివిద్యారంగంలో ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా రెగ్యులర్ డి.ఈ.ఓ.లను, ఎం.ఈ.ఓ. లను, పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మన ఊరు – మన బడి పథకంలో చేర్చి త్వరితగతిన అభివృద్ధి చేయాలని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రైవేటు యూనివర్సిటీల చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని ప్రభుత్వ బడుల్లో పెండింగ్లో ఉన్న పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్లను వెంటనే అందించాలని నూతన జాతీయ విద్యా విధానం – 2020 రద్దుకై తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్,రణ ప్రతాప్, అంగడి కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, ఏఐఎస్బి రాష్ట్ర నాయకుడు అతికం రాజశేఖర్ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మామిడిపల్లి హేమంత్,రోహిత్,నునవత్ శ్రీనివాస్,మొలుగూరి హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

24 గంటలు కరెంటు పచ్చి అబద్ధం

11 గంటలు మించి ఇచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా..! లేదా నువ్వు రాజీనామా చేస్తావా కేటీఆర్.

కేటీఆర్ కు కోమటిరెడ్డి బహిరంగ సవాల్



భువనగిరి, జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు కరెంటు ఇవ్వడం అనేది పచ్చి అబద్ధమని 11 గంటలకు మించి కరెంట్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని లేదా నువ్వు నీ పదవికి రాజీనామా చేస్తావా కేటీఆర్ అంటూ భువనగిరి ఎంపీ టీపీసీసీ స్టార్ కంటైనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రికి బహిరంగ సవాల్ విసిరారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బండ సోమవారం గ్రామంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10, 11 గంటలకు మించి రైతులకు విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదు మధ్యలో కూడా కట్ అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో 9 గంటల ఉచిత కరెంటు అందించాం దేశంలోనే ఉచిత కరెంటు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఎంపీ అన్నారు. కరెంటు పై కేటీఆర్ కు సవాల్ విసిరిన కోమటిరెడ్డి బండ సోమారం సబ్ స్టేషన్ ను సందర్శించి ఎల్సీ రిజిస్టర్ను తనిఖీ చేశారు 11 గంటల విద్యుత్ మాత్రమే ఇస్తున్నారని అందులో కూడా కోతలు ఉన్నాయనేది స్పష్టమవుతుందని కాంగ్రెస్ నేత పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ బండ సోమవారం సబ్ స్టేషన్ ను సందర్శిస్తే మీ ప్రభుత్వం ఇస్తున్న కరెంటు బాగోతం బయటపడుతుందని ఎద్దేవా చేశారు. సబ్స్టేషన్ అధికారి 11 గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నామని స్పష్టం చేస్తున్నారు దీనికి ఏం సమాధానం చెప్తావు కేటీఆర్ అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రధాతలను చూసి ఓర్వలేక ప్రజలను మోసం చేయాలని ఉద్దేశంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని కోమటిరెడ్డి విమర్శించారు బి.ఆర్.ఎస్ ధర్నాను అడ్డుకున్నారని మహబూబ్నగర్లో సబ్ మెజిస్ట్రేట్ భర్త పై దాడి చేశారని ఆఖరికి కానిస్టేబుల్ పైనా దాడి చేశారంటూ ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు రేవంత్ రెడ్డి ఏం మాట్లాడాడో తెలిసి తెలియకుండా ధర్నాలు చేస్తారా ప్రజలను ఇబ్బంది పెడతారా అంటూ కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తులు చేశారు.

ఈనెల 15 నుంచి బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి గంగుల కమలాకర్

వెల్లడి.. జిల్లా కలెక్టర్లకు పటిష్టమైన ఆదేశాలు

భువనగిరి,జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి):- జులై 15 నుంచి బీ.సీ. కుల వృత్తుల వారికి ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం నాడు కరీంనగర్ కలెక్టరేట్ నుంచి బీ.సీ. కుల వృత్తులు, చేతి వృత్తులకు ఆర్థిక సహాయం పథకం అమలుపై ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులవృత్తులు, చేతి వృత్తులను సంరక్షించేందుకు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక చర్యలు తీసుకున్నారని,కుల వృత్తులు చేతి వృత్తులు చేసుకునే వారికి ప్రోత్సాహం అందిస్తే ఎదుగుతారనే ఉద్దేశంతో లక్ష రూపాయలు గ్రాంట్ అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని,ఈ పథకాన్ని జూన్ 9వ తారీఖున సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభించారని అన్నారు. జూన్ 20 వరకు బీసీ కుల వృత్తులకు ఆర్థిక సహాయం కోసం 5 లక్షల 28 వేల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సహాయం అందే వరకు ఈ పథకం కొనసాగుతుందని, జూలై మాసంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 300 మందికి జూలై 15 నుంచి లక్ష రూపాయలు చెక్కుల పంపిణీ చేయాలని మంత్రి తెలిపారు. బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని, చివరి లబ్దిదారుడికి సహాయం అందే వరకు ప్రతి నెలా చెక్కుల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. బీసి కులవృత్తులు, చేతి వృత్తుల కింద దరఖాస్తు చేసుకున్న వారిలో దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారందరికి దశల వారీగా పథకం అమలవుతుందని, ప్రతి నెల లబ్దిదారులకు చెక్కులు పంపిణీ జరుగుతుందని తెలిపారు. జులై 15 నుంచి బీసీ కుల వృత్తులకు, చేతి వృత్తులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జిల్లా మంత్రులు, శాసనసభ్యుల సమక్షంలో ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సహాయం అందుకున్న లబ్దిదారులు వారికి నచ్చిన చోట అవసరమైన పరికరాలు కొనుగోలు చేసి కులవృత్తి చేసుకోవచ్చని, నెల రోజుల లోపు అధికారులు సదరు లబ్దిదారుని యూనిట్ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని మంత్రి తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం పథకం కింద దరఖాస్తు చేసుకున్న 5.28 లక్షల అభ్యర్థులలో 15 కుల వృత్తుల,చేతి వృత్తుల వారికి మొదటి ప్రాధాన్యం అందించాలని,ప్రతి జిల్లాలో ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను జిల్లా ఇంఛార్జి మంత్రిచే ఆమోదింప చేసుకొని జూలై 15 నుంచి చెక్కుల పంపిణీ ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెల చెక్కుల పంపిణీ ఉంటుందని,జూలై మాసంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 300 మంది లబ్ధిదారులకు పథకం అమలవుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి,జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సిహెచ్. కృష్ణారెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య,జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ పాల్గొన్నారు.